జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
బుధవారం, 25, సెప్టెంబర్ 2024 3 పేజీలు

## వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



3లో..

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

### సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష

ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో : ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు.

2లో..



## విద్యార్థుల ఆరోగ్య వివరాలు నమోదు చేయాలి

బోధన్ రూరల్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 24 : బోధన్, సాలూర మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత ఉన్నత ప్రభుత్వ,ప్రైవేటు తెలుగు,ఆంగ్లము ఉర్దూ మీడియం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బోధన్ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల గుర్తింపు కోసం 21 అంశాల వివరాలను ప్రశస్త యాప్ లో నమోదు చేయాలని బోధన్ మండల విద్యాధికారి నాగనాథ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిజాం ఫిజియోథెరపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ ట్రైనర్స్

3లో..



మహేష్ కుమార్, వెంకటరమణ ద్వారా ఆరోగ్య విద్య ఫిజియోథెరపీ మీద ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు.

# కట్టుదిట్టంగా ఓటరు జాబితా సవరణ

## సీఈఓ సుదర్శన్ రెడ్డి

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

ఎస్ఎస్ఆర్-2025 లో భాగంగా నిర్వహిస్తున్న ఓటరు జాబితా సవరణ ప్రక్రియను కట్టుదిట్టంగా చేపడుతూ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీ.ఈ.ఓ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణలో భాగంగా కొనసాగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియ వేగవంతమయ్యిందని, వారం రోజుల వ్యవధిలోనే 55 శాతం నుండి 95 శాతానికి చేరుకుందని జిల్లా కలెక్టర్లు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓ లు, సూపర్వైజర్లను అభినందించారు. అయితే మరో ఐదు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్నందున గడువులోపు ఇంటింటి సర్వేను అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు, సూపర్వైజర్లు తప్పనిసరిగా ప్రతి ఇంటిని, తమ పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రాన్ని తప్పక సందర్శించాలని, తద్వారా ఓటరు జాబితాలో ఎలాంటి సాంకేతిక తప్పిదాలు చోటుచేసుకునేందుకు అవకాశం ఉండదని హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియను ఓటరు ముసాయిదా జాబితా వెలువరించడానికి ముందే పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రం కొనసాగుతున్న ప్రదేశాన్ని తెలియజేసేలా ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు. అదేవిధంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పులకు సంబంధించి పెండింగ్ ఉన్న ఫారం 6, ఫారం 6 ఏ, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన జరపాలని సూచించారు. ఈ నెలాఖరు వరకు అన్ని పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు క్షేత్రస్థాయిలో సేకరించి, ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు అనుగుణంగా నోటీసు జారీ చేసిన మీదట అలాంటి వారి పేర్లను జాబితా నుండి తొలగించాలని తెలిపారు. డెమోగ్రాఫికల్ సిమిలారిటీలు కలిగిన వాటిని జాబితా నుండి తొలగించేందుకు ఇంటింటి సర్వే కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని, దీనివల్ల ఎన్నికల సమయంలో హడావుడి పడాల్సిన అవసరం ఉండదని అన్నారు. కాగా, ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, ఎస్ఎస్ఆర్ -2025 తో ముడిపడిన అంశాలను ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు. వారితో సమావేశాలు నిర్వహించే సందర్భంగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాల్సిందిగా నోటీసుల ద్వారా కోరాలని సీఈఓ సూచించారు. కొత్త ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించిన వివరాలను సకాలంలో సమర్పించాలని అన్నారు. కాగా, మెదక్ -నిజామాబాద్ -ఆదిలాబాద్ -కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానాలతో పాటు, ఖమ్మం నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ స్థానాల పరిధిలోని ఓటర్ల పేర్ల నమోదు కోసం ఈ నెల 30న పబ్లిక్ నోటీస్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు కోసం పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఆర్డీఓలు రాజేంద్రకుమార్, రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

### 30 నుండి నవంబర్ 06 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు

### డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :**

నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల (సెప్టెంబర్) 30 నుండి దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ ఈ నెల 30న పబ్లిక్ నోటీసును జారీ చేయనుందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు జారీ చేస్తారని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్ఓ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23 న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం ఈ నెల 30 నుండి 2024 నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ డీఆర్ఓ ఈ ఎన్నికలకు ఈఆర్ఓగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.

# కొట్టూర్ చంద్రకాంత్ కు ఘన సన్మానం

**నిజామాబాద్**

తెలంగాణ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా మేరు సంఘం నాయకులు కొట్టూర్ చంద్రకాంత్ కు ఘనంగా సన్మానించారు. మంగళవారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో మేరు సంఘానికి సేవ చేస్తూ, బీసీ ఉద్యమంలో చురుకుగా పాల్గొంటూ, సామజిక కార్యక్రమాలలో తనదైన శైలిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొట్టూర్ చంద్రకాంత్ ను రాష్ట్ర బీసీ కార్పొరేషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ , ఎం బి సి కార్పొరేషన్ చైర్మన్ జరిపేటి జైపాల్ ల సమక్షంలో తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాక్చర్ కార్పొరేషన్ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కొట్టూర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బాల్యపు దుర్గారావు, కార్యదర్శి కీర్తి యుగేందర్, రాష్ట్ర లైబ్రరీ చైర్మన్ డా. రియాజ్ , హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మహిళా కమిషన్ మెంబెర్ శ్వేత ఐలమ్మ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.






## బహిరంగ సభకుకు బయలు దేరిన రేషన్ డీలర్లు

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 24 :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని హైదారాబాద్ లోని పటాన్ చెరువులో తలపెట్టిన భారీ బహిరంగ సభకు సాలుర మండల డీలర్లు మంగళవారం బయలు దేరి వెళ్ళారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు క్వింటాలుకు 3వందల రూపాయలు కమిషన్ అమలు చెయ్యాలనే డిమాండుతో పటాన్ చెరువులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇట్టి సభకు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, అరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి బయలుదేరిన మండల డీలర్ల అధ్యక్షుడు శేఖర్, ప్రధాన కార్యదర్శి రాహుల్ లక్ష్మణ్, డిస్కోసాయిలు, రాజు పటేల్, సాలెన్, సంజీవ్, చిన్నపు రెడ్డి, మల్లయ్య, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## కామ్రేడ్ ముఖ్తార్ పాషన్న పైల చంద్రక్కలకు ఘన నివాళి

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 24 :**



బోధన్ పట్టణంలోని ఐ ఎఫ్ టి యూ కార్యాలయంలో మంగళవారం భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ముఖ్తార్ పాషన్న, శ్రీకాకుళ సాయుధ పోరాట నాయకురాలు పైల చంద్రక్క 4వ వర్థంతి సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఐ ఎఫ్ టి యూ జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య మాట్లాడుతూ కామ్రేడ్ ముఖ్తర్ పాష మరణం భారత కార్మిక లోకానికి తీరని లోటని అన్నారు. విద్యార్థి ప్రాయం నుంచే ఉద్యమ భాటలో నడిచాడని, తన అమూల్యమైన జీవితాన్ని విప్లవోద్యమానికి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కార్మిక వర్గ రాజ్యం కోసం పోరాడడమే కామ్రేడ్ పాషన్న కు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. కామ్రేడ్ పైల చంద్రక్క జీవితం పోరాటలకే అంకితం అయిందని పేర్కొన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన శ్రీకాకుళ సాయుధ పోరాటంలో పైల చంద్రక్క అగ్ర భాగాన నిలిచిందన్నారు. ఎన్నో చిత్ర హింసలు, నిర్బంధాలను అధిగమించి విప్లవోధ్యమంలో చివరి వరకు నిలబడిందని మహిళ లోకానికి ఆదర్శంగా నిలిచిందని తెలియచేశారు. విప్లవోధ్యమం కోసం అంకితమై పని చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యూ బోధన్ ఏరియా కార్యదర్శి సురేష్, పివైఎల్ రాష్ట్ర నాయకులు శ్రావణ్, రాజశేఖర్, ఐ ఎఫ్ టి యూ నాయకులు లక్ష్మణ్ గౌడ్, రాజేందర్ గౌడ్, జగదీష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,సెప్టెంబర్ 24 :** బోధన్ మండలం సంగం గ్రామానికీ చెందిన మహమ్మద్ సాబేర్ అనారోగ్యం కారణంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. వైద్య ఖర్చులలో బాగంగా ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 20 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏడిగ సాయిలు, ఆరిఫ్ పటేల్ తదితరులు ఉన్నారు.



# అతివేగం ప్రమాదకరం





మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

**ప్రజా జ్యోతి నిజామాబాద్ క్రైమ్ :** ద్విచక్ర వాహనా లను అతివేగంగా నడపడం ప్రమాద కరమని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. మంగళవారం గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడు తూ.. విద్యార్థులు లైసెన్స్ కలిగి ఉంటేనే వాహనాలు నడపాలన్నారు. ప్రధానంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం పోలీస్ కళాజాత బృందం ప్రదర్శించిన నాటకం, పాటలు పలువురిని ఆకర్షించాయి. కార్యక్రమంలో సీఐ వీరయ్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్లు డాక్టర్ అబ్దుల్ రఫీక్, రంగరత్నం, ఏసీఈవో వినయ్ కుమార్, పీఆర్వో దండు స్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు వెంకటరమణ, నాగజ్యోతి, నరేశ్ కుమార్, రజిత తదితరులు పాల్గొన్నారు.







## నవీపేట తహసిల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాజ్యోతి నవీపేట్ :** నవీపేట మండల కేంద్రానికి బదిలీపై వచ్చిన నూతన తహసిల్దార్ వెంకటరమణ ను మంగళవారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిశారు ఈ సందర్భంగా ఆయనకు పూలదండ వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గతంలో నవీపేట తాసిల్దార్ గా విధులు నిర్వహించిన నారాయణ పదవి విరమణ పొందగా ఆయన స్థానంలో గతంలో డొంకేశ్వర తహసిల్దారుగా పనిచేసిన వెంకటరమణ నవీపేట తహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నవీపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుద్ధ సంజీవరెడ్డి, వసంత్ మైనార్టీ నాయకులు ఎస్.కె మూస, ఎస్.కె జబీర్, అవేస్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 24 :**
ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన వరి పంటలను బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరు సుదర్శన్ రెడ్డి మంగళవారం బోధన్,సాలూర మండలాలలోని వివిధ గ్రామాలలో పంటలను పరిశీలించారు.ఆయనతో పాటు రుద్రూర్ కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు,చెరుకు పరిశోధన శాస్త్రవేత్తలు జిల్లా వ్యవసాయ అధికారులు వరి పంటలపై ఏర్పడిన బ్యాక్టీరియా,ఆకు ఎండు తెగులును పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట మార్పిడి చేస్తే ఇలాంటి రోగాలకు గురికాకుండా వరి పంట అధిక దిగుబడి వస్తుందని అన్నారు.పంట మార్పిడి వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రైతులు వరి పంటనే కాకుండా చెరుకు పంటను కూడ పండించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్,బోధన్ తహసీల్దార్ విట్టల్,సాలూర తహసిల్దార్ శశిభూషణ్,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి పిసిసి డెలిగేట్ గంగా శంకర్, బోధన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వరరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి,దాము మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల



శంకర్,అల్లే రమేష్,సాలర మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవి,గణపతి రెడ్డి,సాలంపాడు మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య వివరాలు నమోదు చెయాలి

**బోధన్ రూరల్, ప్రజా జ్యోతి సెప్టెంబర్ 24 :** బోధన్, సాలూర మండలంలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత ఉన్నత ప్రభుత్వ,ప్రైవేటు తెలుగు,ఆంగ్లము ఉర్దూ మీడియం పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బోధన్ ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి ఉపాధ్యాయుడు తమ పాఠశాలలోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల గుర్తింపు కోసం 21 అంశాల వివరాలను ప్రశస్త యాప్ లో నమోదు చేయాలని బోధన్ మండల విద్యాధికారి నాగనాథ్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు నిజాం ఫిజియోథెరపీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైదరాబాద్ ట్రైనర్స్ మహేష్ కుమార్, వెంకటరమణ ద్వారా ఆరోగ్య విద్య ఫిజియోథెరపీ మీద ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నాగయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సూర్య కుమార్, రత్నాకర్,జ్యోతి,రిసోర్స్ పర్సన్స్ రాకేష్,హనుమాన్లు, సి ఆర్ పి లు విజయ్, యూసుఫ్,బాబుశివానంద్ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ఇద్దరికీ జీవిత కారా గార శిక్ష

**ప్రజాజ్యోతి నిజామాబాద్ లీగల్ :**
మహిళ హత్య కేసులో మరో మహిళతోపాటు ఓ వ్యక్తికి జీవిత కారాగార శిక్ష విధిస్తూ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలపై అత్యాచారాలను నివారించే ప్రత్యేక న్యాయస్థానం స్పెషల్ జడ్జి టి శ్రీనివాస్ మంగళవారం తీర్పునిచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి.. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం జేకే తండాకు చెందిన అరుణ అనే మహిళతో ముదెల్లి గ్రామానికి చెందిన ఒడ్నాల అంజయ్య కు వివాహేతర సంబంధం ఉందని, అతడి భార్య కాశమణి కుటుంబ సభ్యులకు, బంధువులకు తెలిపింది. అయినప్పటికీ అరుణ, అంజయ్య వివాహేతర సంబంధాన్ని కొనసాగించారు. దీంతో తన కుటుంబం ఆర్థికంగా, కుటంబపరంగా నష్టపోతోందని భావించిన కాశమణి అరుణను హత్య చేయాలని భావించి తన గ్రామానికి చెందిన సుతారి చిన్న బాలయ్య సాయం కోరింది. తనకు రూ.5వేలు ఇస్తే సహకరిస్తానని అన్నాడు. పథకం ప్రకారం 2019 ఆగస్టు 29న హత్య చేశారు. పోలీసులు నిందితులను అరెస్టు చేయగా, న్యాయస్థానం ఇద్దరికి జీవితకారాగార శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## కల్వర్ట్ కోసం డ్రైనేజి తవ్వరు.... వదిలేశారు

**20 రోజులుగా కాలనీ వాసుల ఇబ్బందులు**

**స్పందించని పంచాయతీ కార్యదర్శి**



**ప్రజా జ్యోతి, నిజామాబాద్ బ్యూరో :** కాలనీలో ప్రధాన రోడ్డులో కల్వర్ట్ నిర్మాణం కోసం డ్రైనేజీని పూడిక తీసి అలాగే వదిలేయడం పట్ల గ్రామ పంచాయతీ అధికారుల పనితీరు ఏమిటో అర్థం అవుతుంది. నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం సుభాష్ నగర్ లోని 10వ వార్డు లో కల్వర్టు నిర్మాణం కోసం గత 20 రోజుల క్రితం గల్లీలోని ప్రధాన రోడ్డు లో కల్వర్టు కోసం తవ్వి అలాగా వదిలేశారు. అయితే ఆ ప్రాంతంలో ఎలాంటి కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్వర్టు ప్రాంతంలో కనీసం సిమెంట్ పైపు వేసి పూడ్చివేసిన రాకపోకలు కాలనీవాసులు పేర్కొంటున్నారు. అయితే ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శికి కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాలని చెప్పిన స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ తవ్వడంతో ఆ ప్రాంతంలో తీవ్ర దుర్గంధం వెదజల్లుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

## ఉత్తర తెలంగాణ లెవెల్ బ్యాట్మెంటన్ టోర్నీలో ద్వితీయ బహుమతి సాధించిన పెంట కిషన్ మోహన్ రెడ్డి సన్మానించిన మినీ జూబ్లీ యువత



**ఆర్మూర్ సెప్టెంబర్ 24 (ప్రజా జ్యోతి)** కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఉత్తర తెలంగాణ లెవెల్ మంచిర్యాల జిల్లాలో నిర్వహించిన బ్యాట్మెంటన్ టోర్నీలో ద్వితీయ బహుమతి సాధించిన పెంట కిషన్ మోహన్ రెడ్డిని సన్మానించిన కమ్మర్పల్లి మినీ జూబ్లీ యువత కార్యక్రమంలో బద్దం రాజశేఖర్ రెడ్డి పాషా సుంకరి మురళి ఏలేటి బాల్ రెడ్డి సామ స్వామి రవి తదితరులు పాల్గొన్నారు.

## రజకులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 24 :**
కాంగ్రెస్ ప్రభుత్వం రజకులను వెంటనే ఆదుకోవాలని బోధన్ నియోజకవర్గ అధ్యక్షులు చాకలి వినోద్ కోరారు.రజక వృత్తిదారులమైన మేము మా వృత్తి పరంగా ఐరన్ షాప్ (ఇస్త్రిరి) లు నడుపు కుంటున్నాము.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి రజకలకు ఉచిత 250 యూనిట్స్ కరెంటు ఉచితంగా అందిస్తుంది.కానీ 250 యూనిట్స్ దాటకున్న కూడా బిల్లలు వస్తున్నాయి.ప్రస్తుతం 40 వేల నుండి 50 వేల వరకు పెండ్డింగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరారు.ఫ్రీ కరెంటు ఉండడంతో దుకాను యజమానులు కిరాయిలు పెంచడం జరుగుతుందని అవేదన వ్యక్తం చేసారు.ప్రభుత్వం స్పందించి పాత బిల్లులను చెల్లించి రజకులకు న్యాయం చేయాలని కోరారు.